ఈనాడు తమిళనాడు శుక్రవారం ఏప్రిల్ 16, 2021

# ఒప్పందం చేసుకున్న శ్రీరామచంద్ర

**వడపళని, న్యూస్‌టుడే:** శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్), ఆర్ఏఏ ఆన్‌లైన్ మెడిన్‌ఫో ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. మెడికల్ పోర్టల్ యాప్ విధానంతో మెడికోలకు వైద్య కోర్సులు అందించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఈ మేరకు 'శ్రీరామచంద్ర' సంస్థ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. వైద్యరంగంలో అనుభవమున్న 500 మంది బోధిస్తారని ఉప కులపతి డాక్టర్ పీవీ విజయరాఘవన్ పేర్కొన్నారు. వివరాలకు aaonlinecertify.com, raaonline.co.in వెబ్‌సైట్లలో తెలుసుకోవచ్చన్నారు. ఆర్ఏఏ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ బి. రంజిత్ కార్తికేయన్, కౌన్సిల్ ఫర్ లెదర్ ఎక్స్‌పోర్ట్స్ ఈడీ ఆర్. సెల్వం, కార్డియాక్ విభాగ ఛైర్మన్ డాక్టర్ ఎస్. తనికాచలం, కార్డియోలజీ విభాగాధిపతి డాక్టర్ టీఆర్ మురళీధరన్ తదితరులు హాజరయ్యారు.




ఒప్పంద పత్రాలతో ఇరు సంస్థల ప్రతినిధులు